రవాణా ఇబ్బందులు తీరాలి

తిరుమలగిరి : కోక్యానాయక్‌తండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్
- మర్రికుంటతండా, కోక్యానాయక్ తండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి, జనవరి 22 : ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు లేకుండా ఉండేందుకే బీటీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలంలోని మర్రికుంట తండాలో రూ.2.10 కోట్లతో ఏర్పాటు చేసే బీటీ రోడ్డు పనులకు అలాగే కోక్యా నాయక్‌తండా పంచాయతీలో రూ.90 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండలంలో అవసరం ఉన్న ప్రతిచోట రవాణా పరంగా ఇబ్బందులు లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దేవానాయక్, తారమ్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నాగారంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

నాగారం : ప్రజల విన్నపం మేరకు మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్ నిర్మాణా నికి తన సొంత నిధులతో ఎమ్మెల్యే సోమ వారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయా దవ్, మహిళా అధ్యక్షురాలు అనూరాధ, నాయకులు పాల్గొన్నారు.

జోడో యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు

నూతనకల్ : కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రను అసోంలో బీజేపీ శ్రేణులు అడ్డుకోవడం సిగ్గు చేటని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య యుతంగా రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయా త్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్ని కల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

మార్మోగిన రామనామం

నేరేడుచర్ల రామాలయంలో హనుమాన్ చాలీసా పఠిస్తున్న భక్తులు

నేరేడుచర్ల, జనవరి 22 : అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా మొత్తం భక్తి పారవశ్యంలో మునిగింది. జిల్లా వ్యాప్త రామా లయాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఆలకించి పరవశించిపోయారు. ఆయా ప్రాంతాల్లో శ్రీరాముడి శోభాయాత్రలు కనుల పండువగా నిర్వహించారు. అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని తిల కించేందుకు ఆలయాల కమిటీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌లో బాల రాముడిని తిలకించిన భక్త జనం పులకిం చింది. జై శ్రీరామ్ నినాదాలను మిన్నం టాయి. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ సంత రించుకున్నది. అయోధ్య నుంచి వచ్చిన అక్షిం తలను అర్చకులు భక్తులపై చల్లి ఆశీర్వదిం చారు. ఆలయ కమిటీలు భక్తులకు అన్న సంత ర్పణ నిర్వహించాయి.

రాముడిబాటలో నడువాలి..

బొడ్రాయిబజార్ : శ్రీరామ చంద్రుడు చూపిన బాటలో అంతా నడువాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అన్నదాన వితరణ చేసి మాట్లాడారు. ఎన్నో అడ్డంకులు, అవాంతరాలు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడమే కాకుడా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేయడం మనం దరి అదృష్టమన్నారు. జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరం, కార్యసిద్ధి సీతారా మచంద్రస్వామి దేవాలయం, విజయాంజనే యస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, యాగాలు, అన్నదానాలు నిర్వహించారు. భానుపురి శ్రీనివాస భజన మండలి భజనలు, సంకీర్తనలు భక్తులను ఆకట్టుకోగా సీతాగోష్ఠి మహిళా భక్త బృందం కోలాటాన్ని ప్రదర్శిం చింది. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మీలా మహదేవ్, వాసుదేవ్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపా ధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, తిరుమలగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పామ ఆంజనే యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్ పూజలు

తుంగతుర్తి : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని సోమ వారం మండల కేంద్రంలోని సీతారా మచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆల యానికి స్టోర్ రూమ్ కావాలని అడుగగా తక్ష ణమే ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

వైభవంగా అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి పులకించిన భక్తజనం

అంతటా ఉప్పొంగిన భక్తి పారవశ్యం

నూతనకల్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలం లోని బిక్కుమళ్ల గ్రామ రామాలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో సర్పంచ్ బొల్లేపల్లి అశోక్‌గౌడ్, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి పాల్గొ న్నారు.

సూర్యాపేట రూరల్ : 13వ వార్డు బాషానాయక్‌తండా ఆంజనేయ ఆలయంలో భక్తుల పూజలు

మోతె మండల కేంద్రంలోని రామాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

మాజీ ఎమ్మెల్యే చందర్‌రావుకు మంత్రి తుమ్మల పరామర్శ

కోదాడటౌన్, జన వరి 22 : కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనే పల్లి చందర్‌రావు సోద రుడి కుమారుడు వేనే పల్లి దీపక్‌రావు మృతి బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ, కో ఆపరే టివ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని వేనేపల్లి చందర్‌రావు నివా సంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీపక్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ, అల్తాఫ్ హుస్సేన్, గుండపునేని కొండల్‌రావు, సామినేని ప్రమీల, రమేశ్, అంబడికర్ర శ్రీని వాస్‌రావు, సుబ్బారావు, నాగేంద్రబాబు, రజ నీకాంత్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావును పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల

బాసటగా భద్రత పథకం : ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, జనవరి 22 : పోలీస్ సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీస్ భద్రతా పథకం ఉంటుందని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెంకటయ్య కుటుంబానికి పోలీస్ భద్రత గ్రూప్ యాక్సి డెంట్ స్కీమ్ ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ అందజేశారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెం ట్‌గా పనిచేస్తున్న దస్తగిరి అనారోగ్యంతో మర ణించగా ఆయన కుటుంబానికి జిల్లా పోలీస్ సంక్షేమ చేయూత పథకం ద్వారా రూ.2 లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో పోలీస్ సంఘం అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

ప్రజావాణి ఫిర్యాదుల పరిశీలన..

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలిం చారు. ఫిర్యాదులను అధికారులకు పంపించి వేగంగా చర్యలు తీసుకుని బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, జనవరి 22 : గ్రామ పంచా యతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలె క్టర్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అధికారు లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించా లన్నారు. గ్రామాల్లో పని చేస్తున్న శాఖలను సమన్వయం చేసుకుని గ్రామ సభలు నిర్వ హించి ప్రణాళిక రూపొందించి గ్రామ సభ పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రూపొందిం చిన ప్రణాళికలు ఈ నెల 30 లోపు గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిర ణ్‌కుమార్, జడ్పీ సీఈఓ సురేశ్, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికారి మాధవరెడ్డి, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి శిరీశా, డీఏఓ రామా రావునాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికా రులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టరేట్ సమా వేశ మందిరంలో వెబ్‌ఎక్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో ఆయన మాట్లా డారు. మండలాల్లో పరిష్కారమయ్యే దర ఖాస్తులు జిల్లా కార్యాలయంలో జరిగే ప్రజా వాణికి రాకుండా అక్కడే పరిష్కారం చూపా లని సూచించారు. ఈ 26న జరిగే ఓటర్స్ డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించా లన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే రంగోళి, కబడ్డీ విజయవంతం చేయాలని కోరారు.

కోదాడ పారిశుధ్య కార్మికురాలికి జాతీయ గుర్తింపు

షీ టాయిలెట్ వాహనంతో నాగలక్ష్మి

కోదాడ రూరల్, జనవరి 22 : కోదాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మొబైల్ మహిళా టాయిలెట్ వాహన విధులు నిర్వహిస్తున్న పిడతల నాగలక్ష్మి జాతీయ ఉత్తమ పారి శుధ్య కార్మికురాలిగా ఎంపి కైంది. ఈ 26 గణతంత్ర దినో త్సవం రోజున ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని స్వీకరించనున్నది. సోమవారం ఆమె మాట్లాడుతూ తన విధు లకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందంగా ఉన్నట్లు తెలిపింది. అవార్డు ఎంపికకు సహకరించిన మున్సి పల్ అధికారులకు ధన్యవా దాలు తెలిపింది. నాగలక్ష్మి సేవ లకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లునాయక్ అన్నారు. భవిష్య త్‌లో మరింతగా ప్రజలకు మెరుగైన సేవ లను అందించి వారి మన్ననలను పొందుతా మని ఆయన తెలిపారు.

తేనెటీగల పెంపకంతో యువతకు ఉపాధి

- ఎస్‌బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ అనిల్‌కుమార్

శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

గరిడేపల్లి, జనవరి 22 : తేనెటీ గల పెంపకం ద్వారా యువత ఉపాధి పొందవచ్చునని సూర్యా పేట జిల్లా ఎస్‌బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ వి.అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, మీడియం ఎంటర్‌ప్రై జెస్ ఆర్థిక సహకారంతో తేనెటీగల పెంపకంపై చేపడుతున్న శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గడ్డిపల్లి ఎస్‌బీఐ మేనేజర్ సుకుమార్ మాట్లాడుతూ రైతులు, యువతకు బ్యాంక్ ద్వారా అంద జేస్తున్న సబ్సిడీలు, లోన్లను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తేనె టీగల పెంపకంలో అనుసరించవలసిన పద్ధ తులను గురించి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేశ్ వివరించారు. కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి పీసీ డి.నరేశ్, ఐటీసీ మేనేజర్ విక్రమ్, శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, మాధురి, సుగంధి, శిక్షణ అభ్యర్థులు 115 మంది పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్‌ను తొలగించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని నిరసన

మున్సిపాలిటీ కార్యాలయం ముందు నేలపై కూర్చుని నిరసన తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని

తిరుమలగిరి, జనవరి 22 : తన నిర్ణయా లను పట్టించుకోకుండా పాలకవర్గం తీర్మా నాలను తిరస్కరిస్తున్న ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్‌ను తొలగించా లని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యా లయ ఆవరణలో నేలపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లా డుతూ.. పాలకవర్గం నిర్ణయాలను పట్టించు కోకుండా మున్సిపల్ కమిషనర్ ఇబ్బందు లకు గురిచేస్తున్నాడన్నారు. మీటింగ్ పెట్టు కునే అర్హత లేనప్పుడు తాను చైర్మన్ స్థానంలో కూర్చోవడం ఎందుకని అమె ప్రశ్నించారు. కమిషనర్, ఉద్యోగులు అంతా ఇన్‌చార్జిలే ఉండడంతో ప్రజా పాలన కుంటు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే ఇన్‌చార్జి కమిషనర్‌ను తొలగించి రెగ్యులర్ కమిషన ర్‌ను నియమించాలని పేర్కొన్నారు.

నిల్వ పదార్థాలు అమ్మితే చర్యలు

- శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్

హుజూర్‌నగర్‌లో హోటల్‌కు జరిమాన విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్

హుజూర్‌నగర్, జనవరి 22 : హోటల్, రెస్టారెంట్ల నిర్వాహకులు వినియోగదారు లకు నిల్వ పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. చౌదరి, రాజ్యలక్ష్మి, శిల్పి దాబా, న్యూ అప్పారావు రెస్టారెంట్‌లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల విక్రయం, వంట గదుల పరిశుభ్రత లేమిపై జరిమాన విధించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లునాయక్

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

కోదాడ రూరల్, జనవరి 22 : ఎమ్మెల్సీ ఎన్నికల నేప థ్యంలో పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లునాయక్, తాసీల్దార్ సాయాగౌడ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించు కుని సోమవారం పట్టణం లోని జడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో కోదాడ డివిజన్ ప్రభుత్వ ఉద్యో గులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. పురుషు లకు కబడ్డీ, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేశారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి పల్లె శిల్పి (తొగరాయి), ద్వితీయ ఎన్.పద్మా వతి (కోదాడ), తృతీయ ఉమాదేవి (కూచి పూడి). కబడ్డీలో ప్రథమ బహుమతి నడి గూడెం ఉపాధ్యాయుల టీమ్, ద్వితీయ మున గాల పంచాయతీ కార్యదర్శుల జట్టు సాధించింది. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, డీటీ సీహెచ్ శ్రీనివాస్‌రావు, శానిటేజర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఆర్.ఐ వెంక టనగేశ్, ఇన్‌చార్జి హెచ్ం శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ వీరబాబు పాల్గొన్నారు.

మునగాల : వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభ ద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తాసీ ల్దార్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలి పారు. 2020 నవంబర్ 1 కంటే ముందు పట్టభద్రులై ఉండాలన్నారు. ఫిబ్రవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు గడ్డిపల్లి విద్యార్థులు

గరిడేపల్లి : రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ఉపా ధ్యాయురాలు పవిత్ర

గరిడేపల్లి, జనవరి 22 : రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు గడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు ఉపాధ్యాయు రాలు ఎం.పవిత్ర సోమవారం తెలిపారు. జిల్లా స్థాయి ఆన్‌లైన్ ప్రదర్శ నలో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యా ర్థులు ఏ.వైష్ణవి, ఎస్‌కే.అర్షియా ప్రదర్శించిన గ్రీన్ పొల్యూషన్ ఫర్ పొల్యూషన్ అనే ఎగ్జిబిట్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. అలాగే ఉపాధ్యా యుల ప్రదర్శనలో భాగంగా తాను ప్రదర్శించిన విద్యార్థుల్లో బోధనాభ్యాసన ప్రక్రియ చురుకుగా సాగేందుకు రూపొం దించిన నమూనాలు సైతం రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాలకృష్ణ

నియామక పత్రం అందుకుంటున్న బాలకృష్ణ

నాగారం, జనవరి 22 : సూర్యాపేట జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడిగా మండలంలోని ఫణి గిరి గ్రామానికి చెందిన ఆలకుంట బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర వెంకన్న నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారని, వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. తన నియామకానికి సహక రించిన రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

అనంతగిరి, జనవరి 22 : రోడ్డు ప్రమాదంలో 8 ఏండ్ల బాబుతో పాటు ఓ మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శాంతినగ ర్‌లో సోమవారం జరిగింది. ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన పుట్టపాక నరసింహారావు అతని భార్య నాగరాణి (35), నాగరాణి అక్క కుమారుడు మొదాల యశ్వంత్ (8)తో కలిసి ఖమ్మం జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు బైక్‌పై వెళ్తున్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ వద్దకు రాగానే కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ అదుపుతప్పి బైక్‌ను వెనుక నుంచి ఢీకొ ట్టింది. ప్రమాదంలో నాగరాణి, యశ్వంత్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. నరసింహారావు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బొడ్డు గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి

పొనుగోడు సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేస్తున్న జేవియర్

- రెవరెండ్ ఫాదర్ జేవియర్
- విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

గరిడేపల్లి, జనవరి 22 : ప్రతి ఒక్కరూ సేవాగుణంను కలిగి ఉండాలని రెవరెండ్ ఫాదర్ ముప్పాళ్ల జేవియర్ అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థు లకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్మ నీకి చెందిన స్టెండర్ గ్రూప్ ద్వారా బ్యాగ్‌ లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఏ దేశంలో ఉన్నా ఉన్న ఊరును, కన్న తల్లి దండ్రులను, చదివిన పాఠశాలను మరిచి పోకూడదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్ర మంలో పాఠశాల మేనేజర్ రెవరెండ్ ఫాదర్ అరికె జోనెస్, కరస్పాండెంట్ ఫాదర్ జోస్ జోసెఫ్, ప్రిన్సిపల్ సిస్టర్ అనూష, స్ఫూర్తి సొసైటీ చైర్మన్ ముప్పాళ్ల దయాకర్, తోట జోసెఫ్ పాల్గొన్నారు.

కేంద్ర రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన

- 26న హుజూర్‌నగర్‌లో ట్రాక్టర్ ర్యాలీ
- ఎస్‌కేఎం నాయకుడు శ్రీను

హుజూర్‌నగర్, జనవరి 22 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక విధానాలకు నిరసనగా ఈ 26న హుజూర్‌న గర్‌లో నిర్వహించ తలపెట్టిన ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) నాయ కుడు కంబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానా లను అమలు చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, పల్లె వెంకట్‌రెడ్డి, కాకి అజయ్, జక్కుల రమేశ్, బ్రహ్మం, కనకా రావు, సైదులు, శ్రీనివాస్, హుస్సేన్, ఉపేం దర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక దృఢత్వం

- సర్పంచ్ నాగూనాయక్

యువతకు క్రీడా సామగ్రి అందించిన సర్పంచ్ నాగూనాయక్

మోతె, జనవరి 22 : క్రీడలతో మానసిక దృఢత్వం కలుగుతుందని మండలంలోని రాంపురంతండా సర్పంచ్ అంగోతు నాగూ నాయక్ అన్నారు. ప్రభుత్వం అందించిన క్రీడా సామగ్రిని సోమవారం క్రీడాకారులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవితామహేందర్, పంచాయతీ కార్యదర్శి అలావత్ రామకోటి, రమేశ్‌నా యక్, రామునాయక్, దేవేందర్‌నాయక్, బాలాజీ, వెంకటేశ్ పాల్గొన్నారు.

గోపాలకృష్ణయ్య ఆశయాలు సాధించాలి

- సీపీఎం

నడిగూడెం, జనవరి 22 : పేదల అభ్యు న్నతి కోసం పోరాడిన గట్టు గోపాలకృష్ణయ్య ఆశయాలు సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యానారాయణ అన్నారు. సోమవారం మండలంలోని కరి విరాలలో నిర్వహించిన గట్టు గోపాలకృష్ణ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ప్రజల కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వ్యక్తి గోపాలకృష్ణ అని కొనియా డారు. ఎస్‌కె. మస్తాన్, కేశగాని భద్రయ్య, రామిరెడ్డి, కోటిరెడ్డి, సతీశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, పుల్లయ్య, పాషా, నజీర్, లాల్, వీరమ్మ పాల్గొన్నారు.

సిలిండర్ పేలిన ప్రమాదంలో బాలిక మృతి

తుంగతుర్తి, జనవరి 22 : గ్యాస్ సిలిం డర్ పేలుడులో తీవ్రంగా గాయపడ్డ బాలిక సోమవారం మృతిచెందింది. ఈ నెల 17న మండలంలోని యేనెకుంటతండాలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడులో తండాకు చెందిన బానోతు రమేశ్, జ్యోతి కుమార్తె జ్యోత్స్న (13), అమ్మనాయక్ తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించ డంతో బాలిక మృతిచెందింది. అమ్మనా యక్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

మోతె, జనవరి 22 : ప్రకృతి వ్యవసా యంతో అధిక లాభాలు సాధించవచ్చని ఐటీసీ ఎంఎస్‌కే గ్రీన్‌క్రాస్ మండల కో ఆర్డి నేటర్ భూక్యా వెంకన్న అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో వరిని నేరుగా విత్తే పద్ధతిపై (డీఎస్ఆర్)రైతులకు నిర్వహిం చిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు వెంక ట్‌రెడ్డి, రాములు, నర్సయ్య, రామిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

మోతె, జనవరి 22 : మండలంలోని బుర్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యా ర్థులకు రాఘవాపురం గ్రామానికి చెందిన ఎస్‌కె. చాంద్‌పాషా రూ.5 వేల విలువ గల పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో హెచ్ఎం వెంకన్